# 10వ తరగతి – తెలుగు (ప్రథమభాష) పేపర్–I

## బ్లూప్రింట్

| క్రమ సంఖ్య | విద్యాప్రమాణాలు | అవగాహన – ప్రతిస్పందన | | | | వ్యక్తీకరణ సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య |
| 1. | పద్యం | 2(4) | – | – | – | 1(5) | 2(2) | – | – | – | – | 1(5)<br>2(4) | 2(2) | | |
| 2. | గద్యం | – | – | 4(1) | – | 1(5) | 2(2) | – | – | 6 | – | 1(5) | 2(2) | 4(1) | |
| 3. | భాషాంశాలు | – | – | – | – | – | – | – | – | – | 20($^1/_2$) | | | | 20($^1/_2$) |
| | మొత్తం మార్కులు | 8 | – | 4 | – | 10 | 8 | – | – | – | 10 | 18 | 8 | 4 | 10 |
| | | 12 | | | | 18 | | | 10 | | | 40 | | | |

www.apteachers.in

# సంగ్రహణాత్మక మూల్యాంకనము

## 10వ తరగతి - తెలుగు - ప్రథమభాష - పేపర్-I

### భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | విద్యాప్రమాణాల భారత్వ పట్టిక | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1 | అవగాహన - ప్రతిస్పందన | 12 | 30% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 18 | 45% |
| 3. | భాషాంశాలు | 10 | 25% |
| | | 40 | 100% |

### విషయ భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1 | పద్యం | 17 | 43% |
| 2. | గద్యం (స్వీయరచన) | 13 | 32% |
| 3. | భాషాంశాలు | 10 | 25% |
| | మొత్తం | 40 | 100% |

### విషయరూప భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1 | వ్యాసరూప ప్రశ్నలు | 2, 2 | 4, 5 | 8, 10=18 | 45% |
| 2. | లఘుసమాధాన ప్రశ్నలు | 4 | 2 | 8 | 20% |
| 3. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 20 | $^1/_2$ | 10 | 25% |
| 4. | పేరగ్రాఫ్ ప్రశ్న (అవగాహన-ప్రతిస్పందన) | 4(1) | 4 | 4 | 10% |
| | మొత్తం | 22 | | 40 | 100% |

### ప్రశ్నల కాఠిన్యత భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | కాఠిన్యత స్థాయి | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1 | కఠినం | 12 | 30% |
| 2. | సామాన్యం | 16 | 40% |
| 3. | సులభం | 12 | 30% |
| | మొత్తం | 40 | 100% |

www.apteachers.in

# ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - ప్రథమభాష - తెలుగు

## పేపర్-I పార్టు-A & B 30+10 = 40

| ప్రశ్న సంఖ్య | విద్యాప్రమాణాలు | ప్రశ్నల రకం | మార్కులు | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|
| | | | 12 | |
| I. | అవగాహన - ప్రతిస్పందన | అ) ప్రతిపదార్థం | 4 | ★ నక్షత్రం గుర్తు గల పద్యాలు |
| | | ఆ) పద్యపూరణ భావం వ్రాయుట | 4 | ★ నక్షత్రం గుర్తు గల పద్యాలు |
| | | ఇ) పరిచితగద్యం | 4 | గద్య పాఠ్యాంశంనుండి. ప్రశ్నల తయారీ, ప్రశ్నలకు జవాబులు, బహుళైచ్ఛిక, ఇచ్చిన గద్యాంశం అనుసరించి పరిపూర్ణప్రశ్న-ఉద్దేశాలు-విశ్లేషణతో కూడిఉండాలి. ప్రశ్నలు పై నాలుగు అంశములతో కూడి ఉండాలి. |
| | | | 18 | |
| II. | వ్యక్తీకరణ - స్వీయరచన స్వీయరచన | అ) లఘుప్రశ్నలు | 4×2 | లఘుప్రశ్నలు నాల్గింటిలో రెండు పద్యభాగంనుండి రెండు గద్యభాగంనుండి ఇవ్వాలి. ఇవ్వబడిన ప్రశ్నలలో ఒకటి తప్పనిసరిగా కవి/రచయిత పరిచయం ఉండాలి. రెండవప్రశ్న - నేపథ్యం/ప్రక్రియ పరిచయం/పాత్ర స్వభావం ఉండాలి. మిగిలిన రెండు ప్రశ్నలు వ్యక్తీకరణ-సృజనాత్మకతలో సృజనాత్మకతను మినహాయించి ఇవ్వాలి. |
| | | ఆ) వ్యాసరూప ప్రశ్న | 2×5=10 | పద్యభాగంలో రెండు ప్రశ్నలలో ఒకటి. గద్యభాగంలో రెండు ప్రశ్నలలో ఒకటి రాయవలెను. |
| | | | 10 | |
| III. | భాషాంశాలు అ) పదజాలం | లక్ష్యాత్మకప్రశ్నలు | 5 $(10\times{}^1/_2)$ | అర్థాలు/పర్యాయపదాలు/నానార్థాలు/వ్యుత్పత్తులు, ప్రకృతి, వికృతి - వాచకంలోని పదజాలం అభ్యాసాలను పరిశీలించి ప్రశ్నలు ఉండాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇవ్వాలి. |
| | ఆ) వ్యాకరణాంశాలు | లక్ష్యాత్మకప్రశ్నలు | 5 $(10\times{}^1/_2)$ | సంధులు/సమాసాలు/ఛందస్సు/అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలు పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలకు అనుగుణంగా బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇవ్వాలి. |

www.apteachers.in

# ప్రశ్నానురూప విశ్లేషణ

# 10వ తరగతి - తెలుగు ప్రథమభాష - పేపర్-I

# పార్ట్-B

**అ) పదజాలం :**

పదజాలం నుండి అర్థాలు, పర్యాయపదాలు, నానార్థాలు - ప్రకృతి-వికృతులు. (తెలుగు వాచకంలోని అభ్యాసాల ఆధారంగా పాఠ్యాంశాలలోనివి ఇవ్వవలెను)

1. **అర్థం :** వాక్యరూపంలో ఇచ్చి, గీతగీసిన పదాలను బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
2. **నానార్థాలు :** వాక్యరూపంలో ఇచ్చి, గీతగీసిన పదాలను బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
3. **వ్యుత్పత్త్యర్థాలు :** వాక్యరూపంలో ఇచ్చి బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
4. **పర్యాయపదాలు :** వాక్యరూపంలో ఇచ్చి, బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.
5. **ప్రకృతి-వికృతులు :** వాక్యరూపంలో ఇచ్చి బహుళైచ్ఛిక రూపంలో గుర్తించునట్లు ఇవ్వవలెను.

**ఆ) వ్యాకరణాంశాలు :**

సంధులు, సమాసాలు, ఛందస్సు అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలు అన్నియు బహుళైచ్ఛికములోనే ఇవ్వవలెను.

6. **సంధి :** వాక్యరూపంలో ఇచ్చిన సంధి పదాన్ని విడదీసిన రూపం / సంధి పేరు గుర్తించుట / సంధి కలుపుట / సూత్రం / ఉదాహరణ గుర్తించుట.
7. **సమాసం :** వాక్యరూపంలో ఇచ్చిన సమాసానికి ఉదాహరణ / సమాసపదం / సమాసంపేరు గుర్తించుట.
8. **అలంకారం :** ఒక పద్యపాదం ఇచ్చి, అలంకారం గుర్తించుట / పద్యపాదంలోని అలంకార లక్షణం గుర్తించుట / లక్షణాన్నిబట్టి అలంకారం గుర్తించుట.
9. **వృత్తంలో గణాలు :** గణాలు ఇచ్చి ఏ పద్యపాదమో గుర్తించుట / పద్యపాదమునుబట్టి గణాలు గుర్తించుట) యతిని గుర్తించుట.
10. **గణ విభజన :** పద్యపాదం ఇచ్చి గణ విభజన ద్వారా అది ఏ పద్యపాదమో గుర్తించుట.

www.apteachers.in

# సంగ్రహణాత్మక మూల్యాంకనం-3

# తెలుగు (ప్రథమభాష) మాదిరి ప్రశ్నాపత్రం

## పేపర్-I పార్టు - A & B

**మార్కులు : 40** | **సమయము : గం॥ 2.45 ని॥**

సూచనలు :
1. ప్రశ్నపత్రంలో పార్ట్-ఎ, పార్ట్-బి అనే విభాగాలుంటాయి.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు వ్రాయాలి.
3. పార్ట్-బి ప్రశ్నలకు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు వ్రాసి, జవాబుపత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.
4. మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2-30 ని॥లు జవాబులు వ్రాయడానికి కేటాయించబడింది.
5. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది. మిగిలిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

## పార్టు - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన (12 మార్కులు)**

1. అ. ఈక్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 4 × 1 = 4మా.

తన చూపంబుధిమీద జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీ సీమంబులన్ బూన్చితో
క నభోవీధికి బెంచి యంఘ్రులిరియంగా బెట్టి బిట్టాది గ్ర
క్కున నక్కొండ యడంగద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

లేదా

శివరాజంతట మేల్ముసుంగు దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిబోలు నాయవనకాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱగ జూచిపల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు మాతా! తప్పుసైరింపుమీ!

ఆ. కింది పద్యాలలో ఒకదానిని పూరించి భావాన్ని రాయండి. 4 × 1 = 4మా.

2. అ. ఉరుగుణవంతు.....................................................

.................................................................

www.apteachers.in

..............................................................

...................................తాలిమినీయదె వెన్న భాస్కరా!

లేదా

అ. అనవుడు నల్లనవ్వి ............................................

..............................................................

..............................................................

...............................................యభీప్సితాన్నముల్

ఇ. కింది పరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4మా.

అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహాబౌద్ధ స్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు. క్రీ॥శ॥ 1779 లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయరుగా పనిచేసిన 'కల్నల్ కాలిన్‌మెకంజీ' అమరావతి శివారు ప్రాంతంలో వున్న దీపాలదెన్నె అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చెల్లాచెదురుగా పడిఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించాడు. అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు ఇక్కిడి బౌద్ధబిక్షువులు ప్రతిరోజూ ఇక్కడ వేలాదిగా దీపాలు వెలిగించేవారట. అందువల్ల ఈ ప్రదేశానికి 'దీపాలదిన్నె' అనే పేరు వచ్చింది. బుద్ధుని జీవితఘట్టాలను శిల్పాలుగా మలచడానికి వితరణ చేసిన వారిపేర్లు శాసనాలలో లిఖించారు. ఒక చర్మకారుడు పూర్ణకుంభ శిల్పాన్ని తన వంతుగా దీపాల దిన్నెపై చెక్కించాడు. అనాదరణకు గురైన ఆ శిల్పసంపద అతడిని ఆకర్షించింది. ఆ శిల్పసంపద గురించి ఆంగ్లప్రభుత్వానికి తెలియజేశాడు.

3. దీపాల దిన్నెకు ఆ పేరు ఎలా వచ్చింది?

4. అనాదరణకు గురైన శిల్పసంపద అందరిని ఆకర్షించడానికి కారణం ఏమైయుంటుంది?

5. కల్నల్ కాలిన్ మెకంజీ ఏమి చేశారు?

6. నవ్యాంధ్ర రాజధానిని అమరావతిగా ఏర్పరుచుటకు ప్రత్యేకత ఏమిటి?

## II. స్వీయరచన (18 మార్కులు)

ఈ. ఈక్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2 = 8మా.

7. అనాథ బాలల జీవితాలలో గోరంతదీపాలు వెలిగించిన పాఠ్యభాగ రచయిత పులికంటి కృష్ణారెడ్డి గారి గురించి వ్రాయుము.

8. సముద్రలంఘనం పాఠ్యాంశ నేపథ్యం రాయండి ?

www.apteachers.in

9. అర్థములు నిత్యములుగావు, యవ్వనము ఝరీవేగతుల్యము వీటిని గురించి మీరు ఏమి అర్థం చేసుకున్నారో రాయండి.

10. 'అతిథి దేవోభవ' అనే భారతీయ సంప్రదాయాన్ని కవి ఎలా వర్ణించాడు?

ఉ) ఈక్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2×5 = 10మా.

11. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

లేదా

మానవచరిత్రలో అన్నీ గొప్పరోజులే, అన్నీ పర్వదినాలే అని చెప్పిన కవి భావనను మాణిక్యవీణ పాఠమాధారముగా వివరించండి.

12. పల్లెటూరి జీవితం ఎప్పుడు మనోహరంగా వుంటుందో, మనము ఏమిచేస్తే పల్లెటూళ్ళు మానవ సంఘానికి ఆనందాన్ని పంచగలుగుతాయో రచయిత భావనను విశ్లేషించండి.

లేదా

పక్షి ప్రపంచంలోని మనోహరమైన దృశ్యాలేవి? అవి చిత్రగ్రీవానికి ఎలా సంభవించాయో మీ సొంతమాటల్లో రాయండి.

www.apteachers.in

# సంగ్రహణాత్మక మూల్యాంకనం–III

## తెలుగు (ప్రథమభాష) పేపర్–I

## 10వ తరగతి పార్టు–B

**మార్కులు : 10** **సమయము : 30 ని॥**

**విద్యార్థి పేరు :** ............................................................ **సెక్షన్ :** ................. **రోల్ నెం.** ...........

| విద్యాప్రమాణాలు | అవగాహన–ప్రతిస్పందన | వ్యక్తీకరణ–సృజనాత్మకత | భాషంశాలు | మొత్తం |
|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | | | | |
| కేటాయించిన మార్కులు | | | | |
| పొందిన మార్కులు | | | | |
| గ్రేడు | | | | |

**విద్యార్థులకు సూచన :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం–ఆ (పార్టు–బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంనందే రాసి విభాగం–అ (పార్ట్–ఎ) కి సమాధానపత్రమును జతచేసి ఇవ్వవలెను. $20 \times {}^{1}/_{2}$ = 10మా.

## పార్టు – బి

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణాంశాలు)**

**ఈక్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదుచేయండి.** $20 \times {}^{1}/_{2}$ = 10మా.

1. <u>అసురులు</u> అనగా (గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి) (   )
   1) దేవతలు  2) పాములు  3) రాక్షసులు  4) గంధర్వులు

2. ఉపాధ్యాయుని <u>దగ్గర</u> ఉంటే విజ్ఞానం పెరుగుతుంది. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి) (   )
   1) స్థిరము  2) చేరువ  3) దూరంలో  4) అల్లంత దూరంలో

3. మన ఆంధ్రప్రదేశ్ <u>కీర్తి</u> పతాకం వినువీధులలో రెపరెపలాడాలి. (గీతగీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి) (   )
   1) గొప్పతనం, చిన్నతనం  2) యశస్సు, ఖ్యాతి  3) వైభవం, వైయక్తికం  4) పరిమళం, పారిజాతం

www.apteachers.in

4. ఈ రేయి తమస్సు దట్టముగా అలుముకుంది. (గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి) ( )

1) తమము, చీకటి 2) రాత్రి, పగలు 3) సందె, వెలుగు 4) మసక, వెలుతురు

5. గృహమును ధరించునది (వ్యుత్పత్త్యర్థము రాయుము) ( )

1) భార్య 2) సతీమణి 3) పురంధ్రి 4) నారీమణి

6. చిత్రమైన వర్ణాలతో కూడిన కంఠము కలది (వ్యుత్పత్త్యర్థము రాయండి) ( )

1) కోడిపుంజు 2) పాలపిట్ట 3) బాతు 4) చిత్రగ్రీవము

7. మంచి గొనములు అలవరచుకోండి. (గీతగీసిన పదానికి ప్రకృతి పదమును గుర్తించండి) ( )

1) కొనములు 2) గోనములు 3) గుణములు 4) మణులు

8. అమెరికా యాత్ర ఆనందంగా గడిచింది. (గీతగీసిన పదానికి వికృతి పదం గుర్తించండి) ( )

1) యతర 2) జాతర 3) జైత్ర 4) యతనము

9. మామిడి పండు తింటే ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం (గీతగీసిన పదాలకు నానార్థము గుర్తించండి) ( )

1) వనము 2) ఫలితము 3) ఫలము 4) సుఖం

10. ఆ పాట విన్నప్పుడు మనసు ఉప్పొంగి తనువు రోమాంచితమయినది. (గీతగీసిన పదానికి నానార్థము గుర్తించండి) ( )

1) విజృంభణ 2) నిట్టవొడుచు 3) పల్లెపడుచు 4) దారి ముడుచు

11. 'వాఙ్మయము' అభివృద్ధి చెందడం భాష లక్షణం (గీతగీసిన పదం సంధి) ( )

1) గసడదవాదేశసంధి 2) ప్రాతాదిసంధి 3) అనునాసికసంధి 4) గుణసంధి

12. 'పుణ్యావాసము' ను పవిత్రంగా చూడాలి. (గీతగీసిన పదానికి సంధి విడదీయండి) ( )

1) పుణ్య+వాసము 2) పున్నె+వాసము 3) పుణ్ణె+నివాసము 4) పుణ్య+ఆవాసము

13. 'మానవచరిత్ర' లో ప్రతి నిముషం విలువైనదే. (గీతగీసిన పదం ఏ సమాసం) ( )

1) ద్విగు సమాసము 2) షష్ఠితత్పురుష సమాసము

3) విశేషణ ఉత్తరపదకర్మధారయము 4) నఞతత్పురుష సమాసము

14. సంభావన పూర్వపద కర్మదారయ సమాసమునకు ఉదాహరణ ( )

1) రాతిమేఘము 2) భారతదేశము 3) మనోరథము 4) క్రియాశీలము

15. న, జ, భ, జ, జ, జ, ర ఏ పద్యానికి చెందిన గణాలు ( )

1) మత్తేభము 2) ఉత్పలమాల 3) చంపకమాల 4) శార్దూలము

16. శార్దూలము పద్యములో యతి ఎన్నవ అక్షరము ( )

1) 10 2) 11 3) 13 4) 14

www.apteachers.in

17. అనల జ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారువైడాయు భూ (ఏ పద్యపాదమో గుర్తించండి) ( )

1) ఉత్పలమాల 2) చంపకమాల 3) శార్దూలం 4) మత్తేభము

18. 'మానవా నీ ప్రయత్నం మానవా!' ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి. ( )

1) యమకము 2) ముక్తపదగ్రస్తము 3) లాటానప్రాసము 4) వృత్త్యానుప్రాసము

19. మా పొలంలో బంగారం పండింది. (ఈ వాక్యంలో ఉన్న అలంకారం ఏది? ( )

1) ఉపమా 2) ఉత్ప్రేక్ష 3) రూపకం 4) అతిశయోక్తి

20. ఒకేపదాన్ని అర్థం ఒకటే అయినా తాత్పర్యబేధంతో ప్రయోగించడాన్ని ఏ అలంకారం అంటారు ( )

1) వృత్త్యానుప్రాసము 2) లాటానుప్రాసము 3) ఛేకానుప్రాసము 4) యమకము

www.apteachers.in

# 10వ తరగతి - తెలుగు (ప్రథమభాష) పేపర్-II

## బ్లూప్రింట్

| క్రమ సంఖ్య | విద్యాప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | | | వ్యక్తీకరణ సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | అతిలఘు | వ్యాస | లఘు | అతిలఘు | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య |
| 1. | అపరిచిత పద్యం | | | 4(1) | | | | | | | | | 4(1) | |
| 2. | అపరిచిత గద్యం & సృజనాత్మకత | | | $4(^1/_2)$<br>$4(^1/_2)$ | 2(5) | | | | | | 2(5) | | $4(^1/_2)$<br>$4(^1/_2)$ | |
| 3. | భాషాంశాలు | | | | | | | | | $20(^1/_2)$ | | | | $20(^1/_2)$ |
| 4. | ఉపవాచకం | | | 4(1) | 1(4) | 2(2) | | | | 10 | 14 | 4 | 12 | 10 |
| | మొత్తము మార్కులు | | | 12 | 14 | 4 | | | | 10 | 14 | 4 | 12 | 10 |
| | | 12 | | | 18 | | | 10 | | | 40 | | | |

www.apteachers.in

# ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - ప్రథమభాష - తెలుగు

## పేపర్-II పార్టు-A & B 30+10 = 40

| ప్రశ్న సంఖ్య | విద్యాప్రమాణాలు | ప్రశ్నల రకం | మార్కులు | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|
| | | | 12 | |
| I. | అవగాహన - ప్రతిస్పందన | అ) సంఘటనలు | 4 | సంఘటనల ఆధారముగా వరుసక్రమంలో రాయుట. (ఉపవాచకమునుండి) |
| | | ఆ) అపరిచిత పద్యం | 4 | సరళపద్యం, శతకపద్యాలనుండి ఇవ్వవచ్చును. బహుళైచ్ఛిక ప్రశ్నలు, ప్రశ్నలకు జవాబులు, తప్పొప్పులు గుర్తించుట, ప్రశ్నలు తయారుచేయుట, ఈవిధంగా 4 రకాల ప్రశ్నలివ్వవలెను. |
| | | ఇ) అపరిచిత గద్యం | $2(4\times{}^1/_2)$ | ప్రశ్నలకు జవాబులు, ప్రశ్నలు తయారుచేయుట, బహుళైచ్ఛిక ప్రశ్నలు మొ॥వి. |
| | | ఈ) అపరిచిత గద్యం | $2(4\times{}^1/_2)$ | ప్రకటన/లేఖ/సంభాషణ/వార్త/కరపత్రం/ప్రక్రియలకు సంబంధించిన గద్యం. ప్రశ్నలకు జవాబు, ప్రశ్న తయారుచేయుట మొ॥వి. |
| | | | 18 | |
| II. | వ్యక్తీకరణ - సృజనాత్మకత<br>అ) స్వీయరచన సృజనాత్మకత | ఉ) లఘుప్రశ్నలు | 4 (2×2) | లఘుప్రశ్నలు - పాత్ర స్వభావం మరియు సన్నివేశాలనుబట్టి ఏమి గ్రహించారో ఇవ్వాలి. (ఉపవాచకం) |
| | | వ్యాసప్రశ్న | 4 | ఉపవాచకంనుండి ఇవ్వాలి. |
| | | | 10 (2×5) | లేఖ, వ్యాసం, సంభాషణ, కరపత్రం, వర్ణన, ఇంటర్వ్యూ, ప్రశ్నావళి, కథ, కవిత వంటి ప్రక్రియలలో (4) నాలుగు ప్రశ్నలు ఇచ్చి రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయమనాలి |
| | | | 10 | |
| III. | వ్యాకరణం భాషాంశాలు | లక్ష్యాత్మకప్రశ్నలు | | తెలుగు వాచకములలోని అభ్యాసములనుండి ఆధారంగా ఇవ్వవలెను. ఆధునిక భాషలో మార్చుట, కర్తరి/కర్మణి వాక్యాలు ప్రత్యక్ష/పరోక్ష వాక్యాలు, వ్యతిరేకార్థక వాక్యం, సంశ్లిష్ట/సంయుక్త/అనుమత్యర్థక/సందేహార్థక/ఆత్మార్థక మొదలగు వాక్యభేదాలు, జాతీయాలు-వివరణ ఇవ్వాలి సొంతవాక్యాలు-అర్థవంతమైన వాక్యనిర్మాణం చేయాలి |

www.apteachers.in

# సంగ్రహణాత్మక మూల్యాంకనం

## తెలుగు (ప్రథమభాష) మాదిరి ప్రశ్నాపత్రం

## పేపర్-II పార్టు - A & B

**మార్కులు : 40** **సమయము : గం॥ 2.45 ని॥**

సూచనలు : 1. ప్రశ్నపత్రంలో పార్ట్-ఎ, పార్ట్-బి అనే విభాగాలుంటాయి.

2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు వ్రాయాలి.

3. పార్ట్-బి ప్రశ్నలకు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు వ్రాసి, జవాబుపత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

4. మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2-30 ని॥లు జవాబులు వ్రాయడానికి కేటాయించబడింది.

5. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది. మిగిలిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

www.apteachers.in

## పార్టు - ఎ

### I. అవగాహన - ప్రతిస్పందన (12 మా)

అ. 1. ఈక్రింది వాక్యాలను సంఘటన వరుసక్రమంలో రాయండి. 4 × 1 = 4మా.

అ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

ఆ. మిథిలతో అహల్యా గౌతముల పెద్దకుమారుడైన శతానందుడు రామదర్శనం చేసుకున్నాడు.

ఇ. ఇచ్చినమాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

ఈ. నారదమహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.

ఆ. కింది పద్యమును చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు తగు జవాబులివ్వండి. 4 × 1 = 4మా.

సత్యసూక్తి ఘటించు, ధీజడిమ మాన్చు
గౌరవమొసంగు జనులకు కలుషమడచు
కీర్తి ప్రకటించు చిత్త విస్ఫూర్తి జేయు
సాధుసంగంబు సకలార్థ సాధనంబు.

2. జనులకు కలుషమును పోగొట్టేదేది ?

3. సూక్తి అంటే ఏమిటి ?

4. సాధుసంగమనగానేమి ?

5. ఈ పద్యానికి శీర్షిక ప్రకటించుము ?

ఇ. కింది పేరా చదివి ప్రశ్నలకు తగు జవాబులిమ్ము. $4 \times {}^{1}/_{2} = 2$మా.

సాహితీ సృజనలో అంతర్జాతీయ కీర్తినందుకొన్న మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కవిగా, రచయితగా, తత్వవేత్తగా, సంగీతజ్ఞుడిగా, చిత్రకారునిగా బహుముఖ ప్రజ్ఞ గడించారు. ఈయన పేరు చెప్పగానే వెంటనే స్ఫురించేవి 'జనగణమన గీతం' గీతాంజలి. జనగణమన మన జాతీయగీతంగా పేరొందినది. బంగ్లాదేశ్ జాతీయగీతం కూడా వీరి లేఖిని నుండి వెలువడినవే. ఇలా రెండు జాతీయగీతాల నందించిన కవిగా, అపూర్వ చరిత్రను సృష్టించారు. శాంతినికేతన్ పేరున ఆదర్శ విద్యాలయాన్ని స్థాపించి గురుదేవుడుగా కీర్తింపబడ్డారు. 1913 లో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

**ప్రశ్నలు :**

6. రవీంద్రుని పేరు చెప్పగానే స్ఫురించే రచనలేవి ?

7. ఎవరి రచనలు ఏదేశాలు జాతీయగీతాలుగా స్వీకరించాయి ?

8. రవీంద్రునికి ఖ్యాతినందించిన విద్యాలయమేది ?

9. పై గద్యము ననుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?

ఈ. 'లేఖ'ను చదివి, తగిన జవాబులు రాయండి. $4 \times {}^{1}/_{2} = 2$మా.

కాకినాడ,

ప్రియమైన మిత్రునకు, 31-6-2016

ఉభయకుశలోపరి. నీ ఉత్తరం అందింది. అందులో నీ మిత్రునితో తగవు అని రాసావు. సహజంగా సహనవంతుడవైన నీవు కోపం ప్రదర్శించడం భావ్యం కాదు. మీ సమస్యను చర్చలద్వారా పరిష్కరించుకోండి. గొడవ జరిగి చాలాకాలమైనా కోపం తగ్గలేదు అనడం తప్పు. 'తన కోపమే తన శత్రువు తన శాంతమె తనకు రక్ష' అన్న సూక్తి వినలేదా. కోపం మనిషిని వివేకం కోల్పోయేలా చేస్తుంది. వివేకం కోల్పోయిన మనిషి తన స్థితినుండి భ్రష్టుడై అధోగతి పాలవుతాడని భగవద్గీత చెపుతోందికదా. కోపం ప్రదర్శించిన దుర్యోధనుడు సమూలంగా నాశనమయ్యాడు. మహర్షియైనా వ్యాసుడు కోపంవల్లనేకదా కాశీని వదిలి వెళ్ళవలసి వచ్చింది. కాబట్టి కోపాన్ని తగ్గించుకొని రవితో స్నేహం కొనసాగించు. మీఇంట్లో అందరిని అడిగినట్లు చెప్పు.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు
కుమార్

చిరునామా :
సి. సూర్యనారాయణ
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల
మోరి, మలికిపురం మండలం, తూ॥గో॥ జిల్లా.

www.apteachers.in

ప్రశ్నలు :

10. ఉత్తరం ఎవరినుద్దేశించి రాసాడు ?

11. అందులోని సూక్తి యేది?

12. ఇందులో కృష్ణ భగవానుని ప్రమేయం వచ్చిందా ?

13. దీనిననుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (18 మా)

ఉ. ఈక్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 × 2 = 4మా.

14. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి ?

15. 'సీతను రాముడికి అప్పగించడమే అన్నివిధాలా మంచిది' అని హితవు పలికిన విభీషణుని మాటలనుబట్టి మీరేమి గ్రహించారు ?

ఊ. కింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 1 × 4 = 4మా.

16. రామాయణాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విశ్లేషించండి.

లేదా

సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల పరిస్థితులు విశ్లేషించండి.

ఋ. ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 × 5 = 10మా.

17. మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునకు లేఖ రాయండి.

లేదా

నవసమాజంలో విద్యార్థుల పాత్ర అనే అంశంమీద వ్యాసం రాయండి.

18. గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రయోజనాలు, సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రం తయారుచేయండి.

లేదా

మీకు నచ్చిన ఒక దృశ్యాన్నిగాని, సన్నివేశాన్నిగాని వర్ణించండి.

www.apteachers.in

# సంగ్రహణాత్మక మూల్యాంకనం-III

# తెలుగు (ప్రథమభాష) పేపర్-II

# 10వ తరగతి  పార్టు-B

**మార్కులు : 10** | **సమయము : 30 ని॥**

**విద్యార్థి పేరు :** ........................................................ **సెక్షన్ :** ................. **రోల్ నెం.** ...........

| విద్యాప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషంశాలు | మొత్తం |
|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | | | | |
| కేటాయించిన మార్కులు | | | | |
| పొందిన మార్కులు | | | | |
| గ్రేడు | | | | |

**విద్యార్థులకు సూచన :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం-ఆ (పార్టు-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంనందే రాసి విభాగం-అ (పార్ట్-ఎ) కి సమాధానపత్రమును జతచేసి ఇవ్వవలెను. $20 \times {}^{1}/_{2}$ = 10మా.

## పార్టు - బి

**ఈక్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదుచేయండి.** $20 \times {}^{1}/_{2}$ = 10మా.

1. 'ఇప్పుడు నా వృత్తాంతము పరులతో జెప్పికోలును యుక్తముగాదు' - ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి. (   )
   1) ఇప్పుడు నా వృత్తాంతం పరులతో చెప్పుకోవడం యుక్తం కాదు.
   2) ఇప్పుడే నా వృత్తాంతం పరుల్తో జెప్పికోలును యుక్తముగాదు.
   3) ఇపుడు నాదు వృత్తాంతంబు ఇతరులతో చెప్పికోడం యుక్తముగాదు.
   4) ఇప్పుడూ నా వృత్తాంతము పరులతోడ జెప్పికోలును యుక్తంబు గాదు.

2. లోభము మోహమును బుట్టించును - ఈ వాక్యానికి ఆధునిక వచనం గుర్తించండి. (   )
   1) లోభమునే మోహంబును బుట్టించును   2) లోభాద్మోహముత్పాద్యతి
   3) లోభం మోహాన్ని పుట్టిస్తుంది   4) లోభముతో మోహంబును బుట్టును

www.apteachers.in

3. సుమతి సూర్యోదయమును ఆపినది - దీనికి కర్మణి వాక్యం గుర్తించండి. ( )

1) సుమతి సూర్యోదయం ఆపింది
2) సూర్యోదయము సుమతిచేత ఆపబడినది
3) సూర్యోదయంచేత సుమతి ఆపబడినది
4) సుమతికూడా సూర్యోదయం ఆపింది

4. ఈ విషయం బౌద్ధమత గ్రంథాలచేత తెలియబడుచున్నది - కర్తరి వాక్యం గుర్తించండి. ( )

1) బౌద్ధమత గ్రంథాలు ఈ విషయమును తెలియజేస్తున్నాయి.
2) బౌద్ధమత గ్రంథాలకు ఈ విషయం తెలుసు.
3) ఈ విషయం తెలుసు బౌద్ధమత గ్రంథాలకు.
4) బౌద్ధమత గ్రంథాలలో ఈ విషయం ఉంది.

5. "వరికుప్ప చేలో నీరు పడ్డది, నీవు రావాలి", అని రచయితతో కోటయ్య అన్నాడు - దీనికి పరోక్ష కథనం గుర్తించండి.

1) వరికుప్ప చేలో నీరు పడిందని కోటయ్య అన్నాడు.
2) వరికుప్ప చేలో నీరు పడ్డదని, రచయితను రమ్మని కోటయ్య రచయితతో అన్నాడు.
3) వరికుప్ప చేలో నీరు పడిందని అన్నాడు.
4) చేలో వరికుప్పకు నీరు చేరిందని కోటయ్యతో రచయిత అన్నాడు.

6. వఱద్దైన చేను దున్నవద్దని కవి అన్నాడు - ప్రత్యక్ష కథనం గుర్తించండి. ( )

1) "వఱద్దైన చేను దున్నకూడదు" అని కవి అన్నాడు.
2) "వఱద్దైన చేనును దున్ను" అని కవి అన్నాడు.
3) "వఱద్దైన చేను దున్నవద్దు" అని కవి అన్నాడు.
4) కవి అన్నాడు "వఱద్దైన చేను దున్నుము" అని.

7. స్త్రీల సమూహం మాకు ప్రేరణ నిచ్చింది - వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి. ( )

1) స్త్రీల సమూహానికి మేము ప్రేరణ నివ్వలేదు.
2) స్త్రీల సమూహంలో మా ప్రేరణ నివ్వలేదు.
3) స్త్రీల సమూహం మా ప్రేరణ గ్రహించలేదు.
4) స్త్రీల సమూహం మాకు ప్రేరణ నివ్వలేదు.

8. ఆమె పాటలు విని, వంట చేసింది - ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) సంశ్లిష్టం 2) సంయుక్తం 3) చేదర్థకం 4) భావార్థకం

9. రామలక్ష్మణులు అడవికి వెళ్ళారు - ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) సంయుక్తం 2) చేదర్థకం 3) ప్రార్థనాథ్యర్థకం 4) విధ్యర్థకం

10. అలాంటి మాటల్ని మీరెలా భరించగలిగారు? - ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) సంశ్లిష్టం 2) విధ్యర్థకం 3) ఆశీరార్థకం 4) ప్రశ్నార్థకం

www.apteachers.in

11. చిన్నతనంలో చదువుకొన్నట్లయితే తర్వాత సంపాదించుకోవచ్చు - ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) విధ్యర్థకం 2) చేదర్థకం 3) సంశ్లిష్టం 4) సామాన్యవాక్యం

12. అల్లరి చేయవద్దు - ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) నిషేధార్థకం 2) ప్రశ్నార్థకం 3) సంశ్లిష్టం 4) సంయుక్తం

13. సామాన్యులు కూడా అద్భుతాలు సాధించగలరు - ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) విధ్యర్థకం 2) సామర్థ్యార్థకం 3) నిషేధార్థకం 4) చేదర్థకం

14. దీర్ఘాయుర్దాయము కలుగుగాక - ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) విధ్యర్థకం 2) సంశ్లిష్టం 3) ఆశీరాద్యార్థకం 4) చేదర్థకం

ఈక్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

15. కలుపుతీయడం :

16. శ్రీరామరక్ష :

17. బ్రహ్మాస్త్రం :

ఈక్రింది పదాలతో వాక్యప్రయోగం చేయండి.

18. రూపుమాపడం :

19. కంపించిపోవడం :

20. కష్టఫలం :

www.apteachers.in